సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 11/09/2019**

**ఇండియన్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., లక్నో, ఉత్తర్ ప్రదేశ్ – రిజర్వ్ బ్యాంక్ జారీచేసిన నిర్దేశాల ఉపసంహరణ**

రిజర్వ్ బ్యాంక్, సెక్షన్ 35 A, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) క్రింద, జూన్ 04, 2014 తేదీన, **ఇండియన్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి., లక్నోకు,** నిర్దేశాలు జారీచేసినది. ఈ నిర్దేశాలు ఎప్పటికప్పుడు పొడిగించబడుతూ, మార్చ్ 05, 2019 తేదీన జారీచేసిన చివరి నిర్దేశాలద్వారా, సెప్టెంబర్ 11, 2019 వరకు పొడిగించబడినవి.

రిజర్వ్ బ్యాంక్ ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్దేశాలను ఉపసంహరించుట అవసరమని భావించి, సెక్షన్ 35A, సబ్-సెక్షన్ (2), బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) తమకు దఖలుపరచిన అధికారాలతో, **ఇండియన్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లి, లక్నో, ఉత్తర్ ప్రదేశ్కు** జారీచేయబడి, తదుపరి మార్చబడుతూవచ్చిన నిర్దేశాలను, ఇందుమూలముగా ఉపసంహరించినది.

ఈ సందర్భంగా జారీచేసిన ఆదేశాల నకలు, **ఇండియన్ మర్కంటైల్ కో-ఆపరేటివ్ బ్యాంక్** ఆవరణలో, ప్రజల సమాచారంకొరకు ప్రదర్శింపబడినది. ఇకనుంచి, బ్యాంకు అన్ని బ్యాంకింగ్ లావాదేవీలు యథావిధిగా కొనసాగిస్తుంది.

**యోగేశ్ దయాల్**
చీఫ్ జనరల్ మానేజర్

**పత్రికా ప్రకటన: 2019-2020/669**